# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**51-యేసు తన్నుతాను శిష్యులకు కనపరచుకొనుట**

(JESUS SHOWS HIMSELF TO HIS DISCIPLES)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

*51-యేసు తన్నుతాను శిష్యులకు కనపరచుకొనుట*

(JESUS SHOWS HIMSELF TO HIS DISCIPLES)



# *51 - యేసు తన్నుతాను శిష్యులకు కనపరచుకొనుట*

(JESUS SHOWS HIMSELF TO HIS DISCIPLES)

*లూకా 24:33-48*

పేతురు యోహానులు ఖాళీ సమాధిలోనుండి బయటికి రాగానే, ఇతర శిష్యుల ఉన్న గదిదగ్గరకు  వేగంగా వెళ్ళిరి. శిష్యులందరు భయముచేత తలుపులు గట్టిగా బిగించుకున్నారు. యేసు తమతో నడచిన సంగతిని, తమతో భుజించిన సంగతిని వారు చెప్పుకొనుచుండిరి. తరువాత అకస్మాత్తుగా ఆగదిలో వారి మధ్య యేసు నిలబడెను. శిష్యులు ఎంతో భయపడిరి, కాని యేసు, "భయడకుడి, నేను మీ స్నేహితుడైన యేసును," అని వారితో అనెను. తరువాత యేసు తన చేతులకు మరియు కాళ్ళకు ఉన్న మేకుల గాయములను చూపించినందువలన వారు అక్కడ ఉన్నది శిలువకు మేకులతో కొట్టబడిన యేసేనని తెలుసుకొనిరి. వారు ఇప్పుడు వాస్తవముగా యేసును చూస్తున్నారు గనుక వారికి యేసు సజీవుడని ధృడమైన రుజువు దొరికినది. తరువాత సమయములో యేసు తాను సజీవుడినని, తాను దయ్యము లేదా భూతము కాదని వారికి తెలియపరచుట కొరకు వారిని కొంత భోజనముకూడా అడిగెను.

ప్రార్థన

యేసూ! నీవు మృతులలో నుండి లేచినందులకు నీకు వందనములు. ఈస్టర్ నిమిత్తము మరియు దానివలన మాకు కలుగు ప్రయోజనమును బట్టి నీకు వందనములు. పరలోక ద్వారములు మాకొరకు తెరవబడుటయే ఈస్టర్ యొక్క అర్థమని మేము గ్రహించినాము.      ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 5:28

"ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమును సమాధులలో ఉన్నవారందరు ఆయన శబ్దమువిని ....బయటికు వచ్చెదరు."

# బైబిల్ లోని జీవులు

## కుక్క



కుక్క ఎప్పుడైన దూరంగా బయటకు వెళ్ళి తన తోటి కుక్కలతో ఆడుకొని తిరిగి ఇంటికి వచ్చుట చూచితిరా? కుక్కలన్ని కలసి ఆడుకొంటూ, అరచుకొంటూ, ఒకదానికొకటి రాసుకొంటూ ఎంతో సంతోషముగా అన్ని కలసి సహవాసము చేయుచుండును.

పునరుత్థానుడైన యేసు తన్ను తాను తన శిష్యులకు కనబరచుకొనినప్పుడు, వారు ఆయనను మరల చూడగలిగినందుకు ఎంతో సంతోషించిరి. వారు ఆయనతో మాట్లాడుకును, మరియు ఆయనను ముట్టుకొనుటకు ఆయనన తిరిగి తమలోనికి ఆహ్వానించుటకు వారు కోరుకొనిరి.

# 1 పేతురు 1:3-7

3మన ప్రభువైన యేసు క్రీస్తుకు తండ్రి అయినటు
వంటి దేవుణ్ణి స్తుతించుదాం. ఆయనకు మనపై అను
గ్రహం ఉండటం వల్ల యేసు క్రీస్తును బ్రతికించి మనకు
క్రొత్త జీవితాన్ని యిచ్చాడు. అంతేకాక మనలో సజీవ
మైన ఆశాభావాన్ని కలిగించాడు. 4నాశనంకాని, మచ్చ
లేని, తరగని వారసత్వం పొందటానికి ఆశించండి.
దేవుడు మీకోసం దాన్ని పరలోకంలో దాచి ఉంచాడు.
5చివరి దశలో మనకు వ్యక్తం కావటానికి రక్షణ సిద్ధంగా
ఉంది. మీలో విశ్వాసం ఉండటంవల్ల, అది లభించే
వరకూ మీకు దైవశక్తి రక్షణ కలిగిస్తుంది. 6కొంతకాలం
సంభవించిన అనేక రకాల కష్టాల్ని అనుభవించవలసి
వచ్చినప్పుడు మీరు అనుభవించారు. దానికి ఆనందిం
చండి. 7మీ విశ్వాసం యథార్థమైనదని రుజువగుటకు
ఈ శ్రమలు మీకొచ్చాయి. బంగారం నిప్పుచేత కాల్చ
బడి శుద్ధి అయినా, చివరికది నాశనం కాక తప్పదు.
మీ విశ్వాసం బంగారం కంటే విలువైనదిగా యుండి
యేసు క్రీస్తు వచ్చినప్పుడు ప్రశంస, మహిమ, ఘనత
పొంద తగినదిగా వుంటుంది.

Translated by CLCI Bible College - Nidubrolu